# పాఠశాలలో సానుకూల విద్యా ఆచరణలు రూపొందించడం

## PREPARATION OF SCHOOLS IN BUILDING POSITIVE EDUCATIONAL PRACTICES


**రచయిత**

షీబా నాయర్,

ఒయాసిస్ మూవ్‌మెంట్,

వడోదర, గుజరాత్.

**అనువాదం**

వి. నీరజ, ఎస్.జి.టి.

జి.పి.ఎస్. సెయింట్ పీటర్స్, హైదరాబాద్.

**ఎడిటింగ్**

డా. ఎస్. సురేష్ బాబు, కన్సల్టెంట్, స్కూల్ లీడర్షిప్ అకాడమీ,

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ,

హైదరాబాద్.



2022-23

స్కూల్ లీడర్షిప్ అకాడమీ

ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాద్.

నేషనల్ సెంటర్ ఫర్ స్కూల్ లీడర్షిప్,

ఎన్.ఐ.ఇ.పి.ఎ. (NCSL-NIEPA), న్యూఢిల్లీ.

## కల

స్వేచ్ఛ, గౌరవంతో ఉన్న వాతావరణంలో పిల్లలు సంతోషంగా ఉండడాన్ని అభ్యసించే ప్రదేశాలుగా పాఠశాలలు కావాలి. ఎటువంటి పోటీ లేదా పోలికలు లేకుండా పిల్లలు తమను తాము ఆవిష్కరించుకుంటారు, నిరంతరం ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవంతో పెరుగుతారు. పిల్లలను పాఠశాలలకు తగినట్టు బలవంతంగా మార్చడం కాకుండా పాఠశాలలే పిల్లల కోసం ఉండాలి.

## లక్ష్యాలు

ఆనందంగా ఉండే మనుష్యులను, బాధ్యతాయుతమైన ప్రపంచ పౌరులను సృజించగల ఆదర్శ వాతావరణం, అభ్యసన సంస్కృతిని ఆవిష్కరించడానికి కట్టుబడి దృఢ నిశ్చయంతో విద్యా వ్యవస్థలోని నాయకుల ద్వారా వందలాది మోడల్ పాఠశాలలను తయారు చేయడం.

## నిర్వచనం

అలాంటి మోడల్ పాఠశాలలకు ఆధారాలు ఏమిటి?

ఆ మోడల్ పాఠశాలలకు ముఖ్యంగా కింది లక్షణాలుండాలి?

- ప్రిన్సిపాళ్ళు/ సంస్థ నాయకులు నేర్చుకుంటూ ఉండాలి.

  - వారు ఒక ఉదాహరణగా నిలిచి ముందుకు నడిపిస్తారు?
- టీచర్లు నేర్చుకుంటూ ఉండాలి

  - వారు పిల్లలు వికసించడానికి దోహదపడతారు
- విద్యార్థులు నేర్చుకుంటూ ఉండాలి.

  - తమను తాము ఆవిష్కరించుకోవడానికి, గొప్ప మనుషులుగా ఎదగడానికి
- తల్లిదండ్రులు నేర్చుకుంటూ ఉండాలి

  - పిల్లల అభివృద్ధికి ఏది దోహదపడుతుంది. పిల్లల విశ్వాసాన్ని ఏది కుంగదీస్తుంది అనే అవగాహన కోసం
- విద్యార్థులు పాఠశాలను నడిపిస్తారు

  - ప్రతి విషయంలో పిల్లలు తమంతట తామే నిర్ణయాలు తీసుకునేలా వారిని తగిన విధంగా గౌరవించాలి. ఇందువలన ప్రజాస్వామ్య పద్ధతిలో పాఠశాలను నడిపే సంస్కృతిని బీజం వేసినట్టవుతుంది.
- సమాజం నేర్చుకుంటూ ఉండాలి

  - తన పరిసరాలలోని సమాజ అభివృద్ధికి పాఠశాల ఒక ఉత్ప్రేరకం.

పాఠశాలలు నడవడానికి ఇవి మూల స్థంభాలు. అయితే ఇలాంటి పాఠశాలలు, విద్యా సూత్రాలపై ఆధారపడిన గొప్ప ఆచరణలకు పరాకాష్ఠగా నిలుస్తాయి.

## ముఖ్యమైన సూత్రాలు

- **ప్రశంస మరియు బలపర్చడం:** బృందంగా, వ్యక్తిగతంగా విద్యార్థులలో మంచి లక్షణాలు, ప్రవర్తనను ప్రశంసించడం ద్వారా విద్యార్థులలో ఆత్మ గౌరవం నిరంతరం పెంపొందుతుంది.
- **పిల్లలందరూ అన్నివేళలా మంచివారే:** చెడ్డగా కనిపించే పిల్లలను ప్రేమ, స్వీకరణ, మార్గదర్శనం ద్వారా మంచిగా మారేలా చేస్తుంది.
- **స్వేచ్ఛ బాధ్యతను నేర్పిస్తుంది:** స్వేచ్ఛాయుత వాతావరణంలో పిల్లలు అత్యుత్తమంగా ఎదుగుతారు.
- **వారు ఎవరు?:** ప్రతి చిన్నారి ప్రత్యేకతను టీచర్లు, తల్లిదండ్రులు నిరంతరం గుర్తించడం (వారి సామర్థ్యం, గుణాలు, బలాలు, లక్షణాలు, కలలు ......)
- **జీవితం కోసం విద్య:** విద్య ఖండాలు ఖండాలుగా కేవలం వృత్తిలో ఎదుగుదల కాకుండా పరిపూర్ణంగా జీవితం కోసం అయి ఉండాలి.

## ముఖ్యమైన తత్వాలు

సరైన విద్యా సూత్రాలను అమలుపరచాలని, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. వీటి నుండి మనం ఎంతో నేర్చుకోవచ్చు. వాటిలో కొన్ని:

- **మాంటిస్సోరి:** కిండర్ గార్టన్ దశ నుండే చిన్నారులను స్వయం సమృద్ధులుగా చేయడం.
- **జె.కృష్ణమూర్తి:** చిన్నారులను పెంచడంలో స్వేచ్ఛ, ఇతర విలువల పాత్రను అర్థం చేసుకోవడం.
- **సమ్మర్ హిల్:** ప్రజాస్వామ్యబద్ధంగా పాఠశాలలను నడపడం, నేడు ఆనందంగా ఉండే పిల్లలు రేపు ఆనందమయమైన సమాజ రూపకర్తలని గుర్తించడం.
- **శ్రీ అరబిందో:** పరిపూర్ణ విద్యకై సరైన తత్వాన్ని గుర్తించడం.
- **శాంతి నికేతన్:** గొప్ప విద్యావేత్త అయిన రవీంద్రనాధ్ ఠాగూర్ స్థాపించిన సంస్థ.
- **గిజుబాయి బధేకా:** పైన పేర్కొన్న తత్వాలను అనుసరిస్తూ అతను పిల్లల కొరకు చేసిన కృషి.

ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. పాఠశాలలో తమకెదురయ్యే అన్ని అనుభవాల నుండి, వనరుల నుండి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

## ఈరోజు మనం ఎక్కడున్నాం?

- అనంతమైన ఆదర్శాలతో పోలిస్తే మనం ఎక్కడ ఉన్నాం అనేది మనకే తెలియదు. అసలు మనం ఎక్కడున్నాం?
- విద్య అనేది చాలా వరకు పరీక్షల్లో మంచి మార్కులు / గ్రేడులు సాధించడం వరకే పరిమితమైంది.

- ఎంతో తెలివైన విద్యార్థులకు సైతం ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం కొరవడింది.
- క్రమశిక్షణను బలవంతంగా అలవర్చే పాఠశాలలు, అలా అలవర్చుకున్న పిల్లలను గొప్పగా చూస్తున్నారు.
- పిల్లలను విమర్శించి, తిట్టి, కొట్టి నేర్పిస్తున్నారు. శిక్ష అనేది సర్వసాధారణమైపోయింది.
- పోలికలు, పోటీలలో పిల్లలు తమను తాము కోల్పోతున్నారు.
- ఏమాత్రం భావోద్వేగం లేకుండా కేవలం జ్ఞాన సముపార్జనయే విద్య అని అనుకోవడం జరుగుతుంది.
- విద్య డబ్బులు సంపాదించే వ్యాపారంలా మారిపోయింది. విలువలనేవి కనబడడం లేదు.
- దేశ వ్యాప్తంగా ఎందరో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

## అక్కడికి చేరుకోవడం ఎలా?

- అయితే మనం ఉన్న చోటు నుండి అక్కడికి ఎలా చేరుకోవాలి?
- విద్యాసంస్థల్లో సున్నిత హృదయం కలిగిన నాయకుల బృందాన్ని సృష్టించాలి. తమ ఆదర్శవాదం ద్వారా మీరు తాము పనిచేసే ప్రదేశాల్లో అత్యుత్తమమైన విద్యా వాతావరణాన్ని సృష్టిస్తారు. అలాగే పిల్లల పట్ల సానుకూలంగా లేని పద్ధతులను, నియమాలను మెరుగుపరిచే పట్టుదల కలిగి ఉంటారు.
- అలాంటి నాయకత్వ సమూహానికి వారి దృక్పథాన్ని సృష్టించడంలో, తమ లక్ష్యాలను, షెడ్యూళ్ళను నిర్వహించుకోవడంలో, అలాగే వారి సంస్థకు ప్రత్యేకమైన రోడ్డుమ్యాపును తయారు చేసుకోవాలి.
- ఆ తర్వాత వారికి అవసరమైన మరింత సమాచారాన్ని సేకరించి లక్ష్యాలను సాధించే విధంగా తమ ప్రయాణాన్ని సుగమం చేసుకోవాలి.
- ఇదే రకమైన ఆలోచన ధోరణి ఉన్నవారిని ఆకర్షించి ఈ సమూహంలో సభ్యులను చేసుకుని, తమ తమ విజయగాథలను పంచుకోవాలి. వాటిని ప్రచురించి ప్రచారం చేయాలి.

## మద్దతు ప్రక్రియలు

కింద ఇచ్చిన ఈ రకమైన అంశాలలో ఆయా పాఠశాలలు పనిచేయాలి.

- **దృక్పథం:** ఒక ఆదర్శ విద్యా సంస్థ సూత్రాలను, విలువలను సృష్టించడం.
- **మిషన్:** లక్ష్యాలను, దశలను నిర్వచించడం. నిర్దిష్టమైన లక్ష్యాలను షెడ్యూల్ చేయడం.
- **విద్యా ప్రక్రియలు:** నాయకులు, టీచర్లు, తల్లిదండ్రులు విద్యార్థుల కోసం.

- **కౌన్సెలింగ్:** విద్యార్థులకు సాయం చేయడం కోసం టీచర్లందరికీ కొంతమేరకు ఎంపిక చేసిన టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం.
- **స్వీయ క్రమశిక్షణ:** పాఠశాలలో విద్యార్థులు సమాన పాత్ర పోషించేలా పాఠశాలలు ప్రజాస్వామ్యబద్ధంగా నడిచేందుకు, సంస్కృతి-ప్రక్రియలు-పద్ధతులను నిర్మించుకోవాలి.
- **కెరీర్:** పిల్లలు తమ వైఖరులకు, ఆకాంక్షలకు తగినట్లు సరైన కెరీర్ ను ఎంపిక తీసుకునేందుకు, పిల్లలు తమను తాము ఆవిష్కరించుకునేలా ప్రక్రియలను, పద్ధతులను వారికి అందుబాటులోకి తేవడం.

## మార్పును ఆరంభించడానికి కావలసిన విలువలు

1. **ఇది కష్టం:** దాదాపుగా అసాధ్యం అని అందరూ భావించే ఒక మిషన్ ఇది. ప్రతి రోజు యుద్ధ ప్రాతిపదికన పనిచేసినా ప్రత్యక్ష మార్పును చూడాలంటే కొన్ని నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు పట్టవచ్చు. మంత్రమేసినట్టు మారిపోతుందని ఆశించవద్దు.
2. **మీరు చాలా విలువైన వారు:** ఈ ప్రేమ సమరాన్ని చేసేందుకు మీలా ముందుకొచ్చిన వారు చాలా తక్కువ. మీరు ఈ సమాజానికి, భావితరాలకు ఒక ఆశా కిరణం. అదెప్పుడూ మర్చిపోకండి.
3. **ఎప్పుడూ వదిలిపెట్టకండి:** పోరాటాలు, ప్రతికూలత, నింద, ప్రశంసించకపోవడం, నిర్దాక్షిణ్య విమర్శలు ఉంటాయి. కానీ మనం ఆత్మాభిమాన ఇగో దెబ్బతిన్నప్పటికీ ఎప్పుడు వదిలిపెట్టాలనుకోకండి. దయచేసి స్వీకరణ యొక్క నాలుగు దశలను గుర్తించుకోండి - పట్టించుకోకపోవడం, వెక్కిరించడం, ప్రతిఘటించడం, స్వీకరించడం. మనం పట్టు వదలకుండా విషయాలు మనకు అనుకూలంగా మారతాయని గుర్తుంచుకోండి.
4. **ప్రేమతో గెలవండి:** మీకు సాయం చేయని వారి పట్ల, మీ విరోధుల పట్ల ప్రేమ కలిగి ఉండి, మీరు నాయకులన్న విషయాన్ని ప్రదర్శించండి. వారిలో మంచిని చూడండి. వారిలో ఉండే మంచితనం పట్ల ఎప్పుడు నమ్మకాన్ని కోల్పోకండి. ఎల్లప్పుడూ ప్రేమతోనే స్పందించండి.
5. **బృందాన్ని నిర్మించుకోండి:** ఒక్కరే కష్టపడకండి. ఎక్కడ నుండి సాయమందినా తీసుకోండి.
6. **మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి:** మీరే మీ మొదటి ఆయుధం. మీరు శారీరకంగా, ఆరోగ్యంగా లేకపోతే మీ కలలు నెరవేరడం కష్టం. పాఠశాలలోనే కాక బయట కూడా ఆరోగ్యకరమైన, స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడపండి.
7. **పాఠశాల పిల్లల కోసం:** మీరు నాయకత్వం వహిస్తున్న పాఠశాలలో పిల్లలు ఆత్మవిశ్వాసంతో పెరగడానికి, సరైన ఆలోచనలను పెంపొందించుకోవడానికి అవసరమైనది ఏదైనా సరే చేయండి. మీ జీవిత కాలంలో మీరు నాయకత్వం వహించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అదే వ్యవస్థలో ఉంటూ ఒక వ్యక్తి ఏ మార్పును తీసుకు రాగలడో అన్నదానికి ఉదాహరణగా నిలవండి.

## పద్ధతి ప్రకారం ప్రారంభించేందుకు మార్గదర్శకాలు

1. **సానుకూలమైన వాటితో మొదలుపెట్టడం:** పాఠశాలలో, టీచర్లలో, అడ్మినిస్ట్రేటర్లలో, అధికారులలో కొంత మంచి ఎల్లప్పుడూ ఉంటుంది. వారితో మొదలుపెట్టండి. మంచిని మీ వైపున ఉంచుకునేలా దార్శనికత కలిగి ఉండండి. దానిని వ్యూహాత్మకంగా విస్తరించుకుంటూ వెళ్లండి. ఎప్పుడూ ఒక ప్రణాళికతో సిద్ధంగా ఉండండి.
2. **కేవలం నాయకుని పాత్రని పోషించండి:** మీ పాత్ర ఏమిటో అర్థం చేసుకోండి. పరిపాలన రోజువారీ విషయాలను ఇతరులకు అప్పగించండి. మీ పని ఇతరులలో స్ఫూర్తిని రగిలించడమే. దయచేసి చిన్న చిన్న పనుల్లో మునిగిపోకండి.
3. **అందరినీ మెచ్చుకోండి:** అందరిని ముఖ్యంగా పిల్లలను మెచ్చుకోండి. వారు ఎంత మంచివారో, ఎంత అందమైన మనసు గలవారో రోజులో చాలాసార్లు చెప్పండి. అలాంటి అవకాశాల కోసం వెతకండి. ఒక రోజు మన ప్రేమ వలన మన పట్ల ఉన్న విరోధం ఓడిపోతుంది.
4. **సంబంధాలను పెంపొందించుకోండి:** తొందరగా మార్పును స్వీకరించే వారిని ఒక్కొక్కరిగా కలవండి. వారు చెప్పేది వినండి. అర్థం చేసుకుని వారిని ప్రశంసించండి.
5. **సమిష్టిగా కలలను నిర్మించండి:** ఆదర్శ పాఠశాల దార్శనికతను రూపొందించడానికి పిల్లలు, టీచర్లు, సిబ్బంది, అధికారులు మొదలైన వారితో సహా అవసరమైన అందరి సహాయం తీసుకోండి. దీనిని నిజం చేయడానికి సానుకూల స్ఫూర్తిని, గర్వపడే భావనను నెమ్మదిగా పెంపొందించండి.
6. **ఆలోచనలను విస్తరించండి:** ప్రేరణ/ స్ఫూర్తి కలిగిస్తూనే ఉండండి. అవకాశం దొరికినప్పుడల్లా అన్ని విషయాలపై శక్తివంతమైన ఆలోచనలను వెల్లడించండి. అసెంబ్లీ, స్టాఫ్ రూమ్, వ్యక్తిగత సమావేశాలు.... ఇలా ప్రతి చోట ఆలోచనలను నాటండి.
7. **విశ్వాసపాత్రంగా ఉండండి:** మీకు విశ్వాసపాత్రమైన అనుచరులు కావాలి. కనుక మీరు దృఢంగా విశ్వాసపాత్రంగా ఉండాలి. మీ పట్ల, విశ్వాసం లేని వారి పట్ల కూడా మీరు విశ్వాసపాత్రంగా ఉండాలి.

## పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంసిద్ధత

**A. పాఠశాల గురించి మౌలిక సమాచారం సేకరించండి.**

- వ్యూహ రచన కోసం అవసరమైన పాఠశాల సమాచారం.
- పాఠశాల ప్రొఫైల్- విద్యార్థుల సంఖ్య, స్టాఫ్, మౌలిక వసతులు, ఆర్థిక వనరులు మొదలైనవి.

- పాఠశాల మ్యాప్, గతంలో, వర్తమానంలో భవిష్యత్తులో విజయాలు, ఘనతలు, అపజయాలు, ప్రణాళికలు మొదలైనవి.
- అధికారులు- క్రమానుగతశ్రేణి (hierarchy) మీకు ఎంత స్వేచ్ఛ ఉంటుంది, నిర్ణయాధికారం ఎవరి చేతుల్లో ఉంది, అధికారులు ఏదైనా మార్పును అంగీకరిస్తారా లేదా మార్పులను వ్యతిరేకిస్తారా మొదలగునవి.
- వ్యక్తుల విశ్లేషణ - సానుకూల వ్యక్తులు - మార్పులు అంగీకరిస్తారు. మధ్యస్థంగా ఉండేవారు, గోడ మీద పిల్లి తత్వం గలవారు, అసంతోషులు, సమస్యలను సృష్టించే వారు మొదలైనవారు.
- మీ పాత్రలు, బాధ్యతలు - బోధన, పరిపాలన, నాయకత్వంలో ఒక రోజులో దేనికి ఎంత కేటాయిస్తారు?

**B. పై సమాచారం ఆధారంగా తయారీ**

- రోజువారీ పనులలో నాయకుడిగా మీరు ఏం చేస్తారు?
- పాఠశాలలో ఏ ఏ కార్యక్రమాలకు రూపకల్పన చేయవచ్చు?
- విద్యార్థుల కోసం క్యాంపులు
- తల్లిదండ్రులు, టీచర్ల కోసం ఏ కార్యక్రమాలు చేయాలి?
- ఎవరిని ఒప్పించవలసి ఉంటుంది, నెమ్మదిగా ఎలా ఒప్పించడం?

**C. వ్యక్తులతో వ్యవహరిస్తున్నప్పుడు వ్యూహమా లేదా దార్శనికతనా?**

- నాయకులుగా ఉండడం వలన లాభాలు.
- తొందరగా మార్పును స్వీకరించేవారు వెంటనే సాకర్తలుగా బృందంలో సాకర్యకర్తలుగా చేరవచ్చు.
- ఎవరికి ప్రేరణ కావాలి? వారి సమస్యలకు ఎలా పరిష్కారం చూపవచ్చు?
- ఎలా ప్రారంభించాలి? మంచి పేరును ఎలా తీసుకురావాలి? అంగీకారం ఎలా పొందాలి? ఇతరులను తమ బృందంలో ఎలా చేర్చుకోవాలి?
- ప్రతికూల శక్తులను ఎలా ఎదుర్కోవాలి? వారిని ప్రత్యేకంగా ఉంచి ఎలా ఒప్పించాలి? పరిస్థితి పక్కానికి వచ్చేదాకా వేచి చూడాలి.

**D. మిషన్ స్టేట్మెంట్ తయారు చేయాలి**

- పాఠశాల మిషన్ స్టేట్మెంట్ తయారు చేసే ప్రక్రియలో భాగస్వాములదరినీ అంటే విద్యార్థులు, టీచర్లు, పాలనా సిబ్బంది, తల్లిదండ్రుల ప్రతినిధులు, ట్రస్టీలు లేదా అధికారులను పాల్గొనేలా చేయాలి. చిన్న పిల్లలు లేదా ప్యూన్ వరకు ప్రతి ఒక్కరినీ ఈ ప్రక్రియలో పాల్గొనేలా చేయాలి.

## పిల్లలతో పనిచేయడానికి ప్రధానోపాధ్యాయులకు సూచనలు

- దృష్టిని వ్యక్తిత్వం, జీవన విద్య (life education) వైపు మరల్చండి.
- ప్రతి ఒక్కరూ ఆనందించాలి, పిల్లలను దృఢచిత్తులను చేయాలి.
- ప్రతి చిన్నారిలో ప్రతిభను వెతుకుతూనే ఉండండి.
- వారికి తెలియని అవకాశాలపై కెరీర్ గైడెన్స్ ఇవ్వండి. అవసరమైన చోట తగిన వ్యక్తుల / ఏజెన్సీల సహాయం తీసుకోండి.
- పిల్లలు తమతో తామే పోటీపడే వాతావరణాన్ని ప్రోత్సహించండి.
- పరీక్షల భయాన్ని తొలగించండి. పరీక్షలలో ఫెయిల్ అయినప్పుడు దానిని తీవ్రంగా చూడవలసిన అవసరం లేదని చెప్పాలి.
- ప్రతి విద్యార్థిని నెలకొక పుస్తకం చదివేలా చూడండి. సెలవుల్లో ఇంకా ఎక్కువ చదివేలా ప్రోత్సహించండి.
- పిల్లల్లో ఉన్న వ్యక్తిత్వ లక్షణాలను ప్రశంసించండి.
- వినండి, కౌన్సిలింగ్ చేయండి.

## ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం విలువలు, వాతావరణం

- పాఠశాల వాతావరణం ఎలా ఉండాలంటే పిల్లలు బడికి రావడానికి ఇష్టపడాలి.
- పిల్లలు ఏ విషయమైనా స్వేచ్ఛగా వ్యక్తీకరించే అనుకూల వాతావరణం ఉండాలి.
- కృతజ్ఞతా భావాన్ని అనుభవించి, వ్యక్తీకరించే సంస్కృతి ఉండాలి.
- విద్యార్థుల, టీచర్ల మధ్య పరస్పర ప్రేమ, అభిమానం, గౌరవం ఉండే సంస్కృతి ఉండాలి.
- సహాయ సహకారాల సంస్కృతి ఉండాలి. పిల్లలు ఒకరికొకరు సాయం చేసుకోవడానికి ప్రోత్సహించడం, స్ఫూర్తి కలిగించడం.

## ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం ఉపయోగకరమైన ప్రక్రియలు

- నియత విద్యకు అదనంగా జీవితం, స్నేహం, ఆనందంపై కనీసం వారానికి ఒక ప్రత్యేక తరగతి నిర్వహించడం.
- చిరునవ్వు రోజు / చిరునవ్వు వారం
- అర్థవంతమైన సృజనాత్మక శిక్షలు- ఉదాహరణకు ఆలస్యంగా వచ్చిన వారికి వేపాకు రసం తాగించడం.
- **తోటివారిలో (క్లాసుమేట్లలో) మంచి గుణాలను కనుగొనడం:** తరగతిలోని విద్యార్థులందరికీ పేర్లు చీటీలలో రాసి ఒక డబ్బాలో వేసి పెట్టాలి. ఒక విద్యార్థి ముందుకు వచ్చి కుప్పలో నుంచి ఒక చీటీ తీయాలి. అందులో ఉన్న విద్యార్థి గురించి మంచి విషయాలు చెప్పాలి. మరసటి రోజు ఇంకో విద్యార్థి గురించి ఈ రోజు చీటీలో ఉన్న విద్యార్థి చెప్పాలి. అలా ఈ ప్రక్రియను రోజు నిర్వహించాలి.

- అసెంబ్లీలో ప్రతి రోజు మంచి విషయాలు మాట్లాడాలి; విలువలపై కొన్ని వీడియోలు చూపించి వాటిపై చర్చకు ఆహ్వానించండి; మరింత ఎక్కువగా చిరునవ్వులు, కృతజ్ఞతలను పంచండి; ఎవరైనా మంచి చేస్తే అందరికీ చెప్పండి.
- **తరగతివారీ అసెంబ్లీ**: ప్రతి రోజు ఒక విద్యార్థి, టీచర్ లేదా పాఠశాల గురించి ఒక మంచి మాట చెప్పాలి.
- పిల్లలు తమ కోసం తామే నియమాలను తయారు చేసుకోవచ్చు.
- పాఠశాలలు ఒక ప్రత్యేక పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించాలి. నూతన విద్యా సంవత్సరం మొదటి వారంలో పిల్లలు తమ పేరు, తమ జీవితాశయం, తమ ఆదర్శ వ్యక్తి, జీవితంలో తమకు అత్యంత సంతోషకరమైన క్షణం గురించి చెబుతూ తమను తాము పరిచయం చేసుకుంటారు. అలాగే తమకిష్టమైన రెండు సబ్జెక్టులు / ఆసక్తుల గురించి మాట్లాడతారు.
- పిల్లలు తమ పుస్తకాలను వేరొకరితో మార్చుకుంటారు.
- పిల్లలతో ప్రత్యేకించి అల్లరి పిల్లలతో ప్రేమగా నడుచుకోవాలి. వారిలోనే మంచి గుణాలను వెతుకుతూ వాటిపై దృష్టి సారిస్తూ వారిని ప్రేమగా చూడాలి.
- టీచర్లు, విద్యార్థులు సాధించే చిన్న, పెద్ద విజయాలను ప్రశంసించాలి.
- ఇతర వైవిధ్యమైన పాఠశాలలతో విద్యార్థుల మార్పిడి జరపాలి.

## సెకండరీ స్థాయి విద్యార్థుల కోసం ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- ప్రతి తరగతికి జీవన నైపుణ్యాలపై ఒక కోర్సు (1-2 గంటలు ప్రతి వారం లేదా పక్షం)
- పాఠశాల నాయకులను గుర్తించి, వారిని వృద్ధి చేయడానికి వివిధ దశల పోటీలను నిర్వహించాలి. ప్రతి విద్యార్థి తమ ప్రత్యేకతతో ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచేలా అందరూ విద్యార్థులను ప్రోత్సహించాలి.
- అమ్మాయిలు సమాజ నేతలుగా ఎదిగేలా బాలికా సాధికారత కార్యక్రమాలు చేపట్టాలి.
- విద్యార్థులు చేసిన తప్పులకు వారిని శారీరకంగా కాకుండా వినూత్నంగా శిక్షించాలి.
- ప్రతి విద్యార్థి తమ తోటివారి గురించి సానుకూలంగా ఆలోచిస్తూ వారిలో మంచి గుణాలు వెతికేలా కార్యక్రమాలు నిర్వహించాలి.

## ఉపాధ్యాయులతో పనిచేయడానికి కీలక మార్గదర్శకాలు

- **బృందాన్ని నిర్మించే పనిని కొనసాగించండి**: సరైన టీచర్లను ఎంపిక చేసుకోండి మూలాన్ని బలంగా నిర్మించుకోండి. వారికి ఆసక్తి ఉన్న అంశాలపై పనిచేయనివ్వండి. (సమతుల్యత ఎప్పుడూ గెలుస్తుంది)

- **బృందాన్ని నిర్మించడం:** ఆదర్శవాదాన్ని రగిలిస్తూ ఉండండి. ఒక చెడు లేదా తప్పు పరిస్థితిలోని అవకాశాల నుండి మంచిని బలోపేతం చేయడం కోసం వాడండి.
- సాధారణ విషయాలను పంచుకోవడం- వారికిష్టమైన టీచర్లు ఎవరు? ఎందుకు? విద్యార్థులుగా వారి అనుభవం ఏమిటి? వారు చదువుకునే కాలంలో ఏది మంచి? ఏది చెడు? ఆ మంచిని ఇప్పుడెలా ఉపయోగించుకోవచ్చు?
- టీచర్ల ఎదుగుదలకు పుస్తక పఠనం సెషన్లను నిర్వహించాలి.
- ప్రేరణాత్మకమైన సినిమా లేదా వీడియో సెషన్ల తర్వాత, వారి పాఠశాలలో లేదా జీవితంలో ప్రేరణ కలిగించిన సందర్భాలపై యాక్షన్ డైలాగులతో జట్లలో చర్చలు జరపాలి. ప్రదర్శింపజేయాలి.

## ఉపాధ్యాయులతో పనిచేసేటప్పుడు ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- పిల్లలతో సంబంధాలను నిలపడం కోసం ఒక బోధనరహిత వారం ప్రవేశపెట్టాలి. ఈ సమయంలో టీచరు సిలబస్ లోనే లేని, తమకు ఆసక్తి ఉన్న నైపుణ్యాలు ఉన్న కృత్యాలను నిర్వహిస్తారు.
- కొట్టడం, చెంపదెబ్బలు మొదలైన శారీరక శిక్షలను ఆపే ప్రయత్నం చేయాలి.
- టీచర్లకు ప్రశంసా లేఖలు, క్షమాపణ లేఖలు రాయాలి.
- టీచర్ల మధ్య స్నేహాన్ని ప్రోత్సహించాలి. సఖ్యత లేని టీచర్లను ఒకరి గురించి ఒకరు 10 మంచి గుణాలను వ్రాయమని చెప్పాలి. కాలక్రమేణా వారిని మంచి స్నేహితులుగా మార్చే ప్రయత్నం చేయాలి.
- ప్రతి నెలా ప్రధానోపాధ్యాయులు టీచర్లకు లేఖ రాసి ధన్యవాదాలు తెలపాలి. కృతజ్ఞతా వారం జరుపుకోవాలి.
- టీచర్లు సాధించిన చిన్న లేదా పెద్ద విజయాలను అందరి ముందు, అవకాశం ఉన్న ప్రతిసారి పొగడాలి.
- వ్యక్తిగత కౌన్సిలింగ్ నిర్వహించాలి.
- “పిల్లలను సానుకూల దృష్టితో ఎలా చూడాలి” అనే విషయంపై తమ స్వీయానుభవంలోని ఉదాహరణలు ఇవ్వాలి.
- **సానుకూల ఆలోచన వారం:** ప్రతి టీచర్ తమ తోటి టీచర్ల గురించి 05 సానుకూల వాక్యాలు చెప్పాలి.
- **చిరునవ్వుల వారం:** “చిరునవ్వుల టీచర్లు - చిరునవ్వుల పాఠశాల - చిరునవ్వుల విద్యార్థులు” అనే భావనను పరిచయం చేయండి.
- "నా కలల పాఠశాల" అనే అంశంపై రాయమని టీచర్లకు చెప్పండి.
- టీచర్ల నమ్మకాన్ని సాధించండి.
- ప్రధానోపాధ్యాయులలోని మంచి గుణాలు, లోపాల గురించి టీచర్ల నుండి feedback తీసుకొని దానిపై తగిన చర్యలు చేపట్టండి.

## బోధనేతర పాలనా సిబ్బందితో పని చేసేటప్పుడు ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- వారి పని ప్రాముఖ్యతను మనసులో పెట్టుకోండి.
- వారితో క్రమం తప్పకుండా సంభాషించండి, సమిష్టి కృత్యాలు చేయండి.
- పాలనలో ఉన్న సమస్యల గురించి టీచర్లతో ఒక చర్చ నిర్వహించండి.
- "ఏ విషయం ఎక్కడ, ఎలా చెప్పాలి" అనే విషయంలో వారికి సహాయపడండి. ప్ల్యాన్ వరకు అందరిని భాగస్వాములను చేయండి.
- వారు చెప్పేది వినండి, వారిని అర్థం చేసుకోండి. వారి సమస్యలను, కష్టాలను తీర్చడంలో వారికి సహాయపడండి. మార్గదర్శనం చేయండి.
- వారి శ్రమను, విజయాలను మెచ్చుకోండి, వారిని ప్రోత్సహించండి.
- ఎల్లప్పుడూ మానవత్వంతో ప్రవర్తించండి.
- మన నమ్మకాలను బట్టి మనం సంతోషంగా లేదా బాధగా ఉంటాం.
- వారి కష్టాలను వినండి. వారికి ఎలా సహాయం చేయాలో నేర్చుకోండి.

## పాఠశాల ఇతర అధికారులతో పని చేస్తున్నప్పుడు ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- పాఠశాల దార్శనికతతో వారితో పంచుకోండి.
- మీరనుకునే విషయం స్పష్టంగా వారికి చెప్పండి. దాని ఉపయోగాన్ని వారికి స్పష్టంగా పరిచయం చేయండి.
- పాఠశాల కేవలం పాలనాపరంగానే కాకుండా ప్రేమ పరంగా కూడా వారికి చెందినదని తెలియజేయండి.
- పాఠశాలలో సానుకూల మార్పులు చూపించి, వారి నమ్మకాన్ని పొందండి.
- పిల్లల బాగు కోసం మీరేం చేయగలరో, వారి సాయంతో చేయండి.

## పిల్లల తల్లిదండ్రులతో పనిచేసేటప్పుడు ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- ఆదర్శ తల్లిదండ్రులుగా ఎలా ఉండాలో ఒక వర్క్ షాపు నిర్వహించండి. మీ పిల్లలకు మీరు తోటమాలి మాత్రమే, యజమాని కాదు అన్న భావన వారికి తెలియజేయండి.
- మంచి తల్లిదండ్రులుగా ఎలా మెలగాలో తరచూ సెషన్లు నిర్వహించండి.
- పిల్లలు తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు కలిగి ఉంటారని, వారికి అర్థం చేయించే ప్రయత్నం చేయండి.
- పిల్లలను కొట్టకూడదు అని చెప్పడానికి ఒక సమావేశం నిర్వహించండి.

- విద్యా విషయక పరంగా వెనుకబడిన పిల్లల తల్లిదండ్రులను తరచుగా కలవండి. వారి పిల్లలను వారు అర్థం చేసుకునేలా ప్రయత్నించండి. అంతేగాక పిల్లల కౌన్సిలింగ్ నిపుణులతో ఒక సమావేశం ఏర్పాటు చేయండి.
- పిల్లల పట్ల నిజమైన బాధ్యతలను తల్లిదండ్రులు అర్థం చేసుకునేలా చేయండి.
- పిల్లలు చేసే మంచి పనుల గురించి, వారి మంచి గుణాల గురించి వారి తల్లిదండ్రులకు తరచుగా తెలియ చేయండి.
- తల్లిదండ్రులకు మిమ్మల్ని పాఠశాలలో కలవడం వీలుకాకపోతే మీరే వారి ఇంటి వద్ద కలిసేందుకు ప్రయత్నించాలి.
- తల్లిదండ్రుల ప్రవర్తన వలన పిల్లల్లో సమస్య ఉంటే, వారికి కౌన్సిలింగ్ ఇవ్వండి.

## పరిసరాలలోని వ్యక్తులతో పనిచేసేటప్పుడు ఉపయోగకరమైన ప్రక్రియలు, విలువలు

- ఏ కార్యక్రమానికైనా మద్దతు కూడగట్టుకోండి - ప్రజలను కలవండి, సంఘ పెద్దలను కలిసి మీ ఉద్దేశం, అవసరం గురించి కచ్చితంగా, విశ్వాసంతో మాట్లాడండి.
- మీ పరిసర ప్రాంతాలలోని పాఠశాలలతో సంబంధాలు నెలకొల్పుకోండి. కొత్త ఆలోచనలను వారితో పంచుకుంటూ ఉండండి.
- విద్యార్థుల మార్పిడి కార్యక్రమం (student exchange programme)ను నిర్వహించండి.

## అనుబంధం-1

**సూచించిన కృత్యాలకు నెలవారీ పట్టిక**

| నెల | పిల్లలతో | టీచర్లతో | తల్లిదండ్రులు సమాజంలో | వ్యవస్థల అభివృద్ధి | ఇతరములు |
|---|---|---|---|---|---|
| జూలై | | | | | |
| ఆగస్టు | | | | | |
| సెప్టెంబర్ | | | | | |
| అక్టోబర్ | | | | | |
| నవంబర్ | | | | | |
| డిసెంబర్ | | | | | |
| జనవరి | | | | | |
| ఫిబ్రవరి | | | | | |
| మార్చ్ | | | | | |
| ఏప్రిల్ | | | | | |
| మే | | | | | |
| జూన్ | | | | | |

## అనుబంధం-2

### టీచర్లకు, విద్యార్థులకు స్వీయ మూల్యాంకనం

మీ పాఠశాల ఒక ఆదర్శ (మోడల్) పాఠశాలగా తీర్చిదిద్దే ముందు, ఆదర్శ పాఠశాలగా రూపాంతరం చెందే క్రమంలో ఈ కృత్యాన్ని చేయండి. ప్రతి వాక్యాన్ని చదివి ప్రతిదానికి 1 నుండి 10 వరకు మార్కులను లక్ష్యాత్మకంగా, నిజాయితీగా ఇవ్వండి.

- 1 నాకు సంబంధించింది కానేకాదు
- 2-5 నాకు కొంచెం సంబంధించింది
- 6 నుండి 9 నాకు చాలా వరకు సంబంధించింది
- 10 నాకు ఎల్లప్పుడూ సంబంధించింది

| క్ర. సం. | వ్యక్తిత్వ గుణాలు, వాటి వర్ణన | ఆదర్శ పాఠశాలగా మారే ముందు | ఆదర్శ పాఠశాలగా మారే క్రమం |
|---|---|---|---|
| **A.** | **ఉత్సుకత** | | |
| 1. | **అభ్యసన పద్ధతి:** నేను తరచుగా ప్రశ్నలు అడుగుతాను, ఎందుకు అని అడుగుతాను. మొహమాటపడను. | | |
| 2. | **ఆదర్శవాదం:** ఆదర్శ జీవితాన్ని గడపడాన్ని నమ్ముతాను. నేను ఆదర్శాల గురించి ఆలోచిస్తాను. మంచి, అందమైన విషయాలను ప్రశంసిస్తాను. | | |
| | **3. స్వీకరణ:** ఇతరుల విభిన్న దృక్పథాలను/ ఆలోచనలను స్వీకరిస్తాను. కొత్త విషయాలను నేర్చుకోవడాన్ని ఇష్టపడతాను. | | |
| **B.** | **బాధ్యత** | | |
| 4 | **స్వీయ నియంత్రణ:** వెంటనే స్పందించను. నన్ను నేను నియంత్రించుకుంటాను. జవాబు ఇచ్చే ముందు ఆలోచిస్తాను. | | |
| 5 | **నిర్ణయం తీసుకోవడం:** నా నిర్ణయాలు నేను సొంతంగా తీసుకుంటాను. ఇతరులచే ప్రభావితమై కాదు. | | |
| 6 | **స్వీకరించడం, వైఫల్యాల నుండి నేర్చుకోవడం:** నా తప్పులను/ పొరపాటులను వెంటనే ఒప్పుకుంటాను. వాటి నుండి నేర్చుకునే ప్రయత్నం చేస్తాను. | | |
| **C.** | **జీవిత లక్ష్యాలు** | | |
| 7 | **స్వీయాభివృద్ధి:** నా ప్రతిభపై నాకు అవగాహన ఉంది. నేను దానిని అభివృద్ధి చేసుకునే దిశగా పనిచేస్తాను. | | |

| క్ర. సం. | వ్యక్తిత్వ గుణాలు, వాటి వర్ణన | ఆదర్శ పాఠశాలగా మారే ముందు | ఆదర్శ పాఠశాలగా మారే క్రమం |
|---|---|---|---|
| 8 | **శ్రమ:** శ్రమించడంలో ఆనందిస్తాను. జీవితంలో అదే చేయడానికి సిద్ధంగా ఉన్నాను. | | |
| 9 | **ఓపిక, పట్టుదల:** నేను శ్రద్ధగా పని చేస్తాను. పని పూర్తయ్యే వరకు ఓటమిని ఒప్పుకోను. | | |
| D. | **స్వతంత్రం** | | |
| 10 | **స్వీయ సమృద్ధి:** నా పనులు నేనే చేసుకుంటాను. నేను పద్ధతిగా, క్రమశిక్షణతో ఉండడాన్ని ఇష్టపడతాను. | | |
| 11 | **ఆత్మగౌరవం:** నన్ను నేను గౌరవించుకుంటాను. ఎవరు నా పైనున్న నమ్మకాన్ని తీసేయలేరు. | | |
| 12 | **నిజాయితీ:** మీరు నన్ను నమ్మవచ్చు నేను చేసే ప్రమాణాలను నెరవేరుస్తాను నేను పనులు చేయడానికి నమ్ముతాను. | | |
| 13 | **ప్రమేయం:** వివిధ కృత్యాలలో పాల్గొంటాను. వాటిల్లో ఉత్తమంగా రాణించడానికి కృషి చేస్తాను. | | |
| 14 | **ఇచ్చే వైఖరి:** నేను వ్యక్తుల పట్ల దయగా ఉంటాను. వారికి ఏదో ఒకటి ఇవ్వడానికి ఇష్టపడతాను. | | |
| E. | **భావోద్వేగ ప్రజ్ఞ** | | |
| 15 | **ఆనందం:** నేను ఎల్లప్పుడూ సంతోషంగా, ఆనందంగా ఉంటాను. నా సంతోషాన్ని ఇతరులతో పంచుకుంటాను. | | |
| 16 | **కృతజ్ఞత, సానుకూలత:** నేను వ్యక్తుల/ జీవితం పట్ల కృతజ్ఞతగా ఉంటాను. ఏ విషయంలోనైనా/ వ్యక్తిలోనైనా మంచిని చూడడానికి కుతూహలపడతాను. | | |
| 17 | **క్షమాగుణం:** నేను ఎల్లప్పుడూ క్షమాపణ అడగడానికి సిద్ధంగా ఉంటాను. అలాగే ఎవరైనా క్షమించమని అడిగితే సులువుగా క్షమిస్తాను. | | |
| 18 | **ధైర్యం:** నేను ధైర్యశాలిని. నేను దేనికి/ ఎవరికి భయపడను. | | |

| క్ర. సం. | వ్యక్తిత్వ గుణాలు, వాటి వర్ణన | ఆదర్శ పాఠశాలగా మారే ముందు | ఆదర్శ పాఠశాలగా మారే క్రమం |
|---|---|---|---|
| 19 | **సహనం:** ఇతరుల కోసం నేను సర్దుబాటు చేసుకుంటాను. లక్ష్యం ఉన్నతమైతే త్యాగానికి వెనుకాడను. | | |
| 20 | **ప్రేమ, స్నేహం:** నేను ప్రేమశీలిని. ఇతరులకు ప్రేమను అందిస్తాను. స్నేహితులను సంపాదించుకోవడం అంటే ఇష్టం. | | |
| F. | **సంబంధాలు** | | |
| 21. | **అర్థం చేసుకోవడం:** నేను ఇతరులను గౌరవిస్తాను. వారిని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తాను. | | |
| 22. | **దేశభక్తి:** నేను నా దేశం, సమాజం పట్ల విశ్వసనీయత కలిగి ఉంటాను. నేను ఒక మంచి పౌరున్ని. నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తాను. | | |
| 23. | **న్యాయం:** నేను ఎల్లప్పుడూ నిజాయితీగా, తటస్థంగా, న్యాయంగా ఉంటాను. | | |
| 24. | **నాయకత్వం:** సమస్యలకు పరిష్కారాలను కనుగొంటాను. ఇతరులకు నాయకత్వం అందించే వైఖరి నాలో ఉంది. | | |
| G. | **ఆధ్యాత్మికత** | | |
| 25. | **ఉత్సాహం:** జీవితాన్ని ఉద్వేగభరితంగా, చిరునవ్వుతో ఇతరులకు సాయం చేస్తూ గడపాలనుకుంటాను. | | |
| 26. | **జ్ఞానం, వివేచన:** నేను జ్ఞానం, విచక్షణ ఉన్న వ్యక్తిని. నేను ఇతరులతో మర్యాదగా నడుచుకుంటాను. | | |
| 27. | **జీవిత పరమార్థం:** నా జీవిత పరమార్థాన్ని నేనెప్పుడూ అన్వేషిస్తూ ఉంటాను. దానిని వృద్ధి చేసుకుంటాను. | | |
| 28. | **సరైన దానిని అనుసరించుట:** నేనెప్పుడూ నా మనసు చెప్పింది వింటాను. నేను ఏది సరైనదని ఆలోచిస్తాను, అలాగే ప్రవర్తిస్తాను. | | |

## అనుబంధం-3

విద్యార్థుల కోసం వ్యక్తిత్వ నిర్మాణ పర్యవేక్షణ కార్డు

ప్రతి వాక్యాన్ని చదవండి. ప్రతి విద్యార్థికి 1 నుండి 10 వరకు వ్యక్తిత్వ లక్షణాల వర్ణనను బట్టి రేటింగ్ ఇవ్వండి.

- 1 నాకు సంబంధించింది కానేకాదు
- 2-5 నాకు కొంచెం సంబంధించింది
- 6 నుండి 9 నాకు చాలా వరకు సంబంధించింది
- 10 నాకు ఎల్లప్పుడూ సంబంధించింది

**విద్యార్థి పేరు:** **తరగతి:**

| **క్ర. సం.** | **వ్యక్తిత్వ గుణాలు, వాటి వర్ణన** | **టీచర్ 1** | **టీచర్ 2** | **టీచర్ 3** | **టీచర్ 4** | **టీచర్ 5** |
|---|---|---|---|---|---|---|
| A. | ఉత్సుకత | | | | | |
| 1 | అభ్యసన పద్ధతి | | | | | |
| 2 | ఆదర్శవాదం | | | | | |
| 3 | స్వీకరణ | | | | | |
| B. | బాధ్యత | | | | | |
| 4 | స్వీయ నియంత్రణ | | | | | |
| 5 | నిర్ణయం తీసుకోవడం | | | | | |
| 6 | స్వీకరించడం, వైఫల్యాల నుండి నేర్చుకోవడం | | | | | |
| C. | జీవిత లక్ష్యాలు | | | | | |
| 7 | స్వీయాభివృద్ధి | | | | | |
| 8 | శ్రమ | | | | | |
| 9 | ఓపిక, పట్టుదల | | | | | |
| D. | స్వతంత్రం | | | | | |
| 10 | స్వీయ సమృద్ధి | | | | | |
| 11 | ఆత్మగౌరవం | | | | | |
| 12 | నిజాయితీ | | | | | |
| 13 | భాగస్వామ్యం | | | | | |

| క్ర. సం. | వ్యక్తిత్వ గుణాలు, వాటి వర్ణన | టీచర్ 1 | టీచర్ 2 | టీచర్ 3 | టీచర్ 4 | టీచర్ 5 |
|---|---|---|---|---|---|---|
| 14 | ఇచ్చే వైఖరి | | | | | |
| E. | భావోద్వేగ ప్రజ్ఞ | | | | | |
| 15 | ఆనందం | | | | | |
| 16 | కృతజ్ఞత, సానుకూలత | | | | | |
| 17 | క్షమాగుణం | | | | | |
| 18 | ధైర్యం | | | | | |
| 19 | సహనం | | | | | |
| 20 | ప్రేమ, స్నేహం | | | | | |
| F. | సంబంధాలు | | | | | |
| 21. | అర్థం చేసుకోవడం | | | | | |
| 22. | దేశభక్తి | | | | | |
| 23. | న్యాయం | | | | | |
| 24. | నాయకత్వం | | | | | |
| G. | ఆధ్యాత్మికత | | | | | |
| 25. | ఉత్సాహం | | | | | |
| 26. | జ్ఞానం, వివేచన | | | | | |
| 27. | జీవిత పరమార్థం | | | | | |
| 28. | ఎల్లప్పుడూ సరైన దానిని అనుసరించడం | | | | | |

**వ్యక్తిత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి 7 సోపానాలు**

**నమ్మండి:** గొప్ప భావాలతో నిశ్చయంతో మనస్ఫూర్తిగా నమ్మండి.

**అనుకరించండి:** నమ్మకం, నిజాయితీకి యొక్క అనుభూతిని పొందడానికి సాధన చేయండి.

**వివరించండి:** వాస్తవా లేదా ఊహాజనిత కథలతో, లక్షణాలు, ప్రభావాలను వివరించండి.

**ప్రశంసించండి:** సూక్ష్మమైన వాటిని కూడా ప్రశంసించండి.

**పర్యవేక్షించండి:** పర్యవేక్షణ కార్డును ఉపయోగించి నమ్మకంగా ట్రాక్ చేయండి.

**సౌకర్యాలను కల్పించండి:** సాధన చేయడానికి అవకాశాలను సృష్టించండి.

**అభినందించండి:** నిజజీవితంలో సాధిస్తే అందరి ముందు పొగడండి.

## అనుబంధం-4

## Reference Books List on Parenting and Education for Parents & Teachers

| Sr. | Book | Author |
|---|---|---|
| 1 | Summer Hill | A. S. Neil |
| 2 | Dibs in Search of Self | Virginia M. Axline |
| 3 | Freedom: Not License! | A. S. Neil |
| 4 | Free at Last | Denial Greenberg |
| 5 | Exam Ki Aisi Ki Taisi! | Sanjiv Shah |
| 6 | Result Ki Aisi Ki Taisi! | Compilation – Mehul Panchal |
| 7 | Totto-chan | Tetsuko Kuroyanagi |
| 8 | On Education | J. Krishnamurti |
| 9 | How to say it to your kids | Dr. Paul Callman |
| 10 | How to maximize your child's learning ability | Dr. Lauren Bradway & Barbara Albers Hill |
| 11 | Between Parents and Child | Dr. Haim G. Ginott |
| 12 | Siblings without Rivalry | Adele Faber and Elaine Mazlish |
| 13 | Ideal Parent | Aurobindo Ashram Trust |
| 14 | Ideal Child | Aurobindo Ashram Trust |
| 15 | Ideal Teacher | Aurobindo Ashram Trust |
| 16 | On Education | Bertrand Russel |
| 17 | 3 Historical Philosophies of Education | Aristotle |
| 18 | The True Nature of Education | Plato |
| 19 | Tractate of Education | John Milton |
| 20 | Moments of Parenting | Eklavya Education Foundation |
| 21 | The Prophet | Kahlil Gibran |
| 22 | The 7 Habits of Highly Effective People | Stephen R. Covey |
| 23 | The Road less Traveled | M. Scott Peck |
| 24 | The Art of Listening | Erich Fromm |
| 25 | The Gift of Family | Sanjiv Shah |
| 26 | The Leader in Me | Stephen R. Covey |